అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103


3



ఉచిత పథకాలు ఎవరిమ్మన్నారు?

- ఏ రాజకీయ నాయకులనైనా


సంపుటి - 2 సంచిక -16 గురువారం 13 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# ప్రజాపాలన కొత్త పుంతలు

## తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం

- అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు
- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం
- స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్

హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త): అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని,దమిగతా 2లో..



# ఆరు నెలల తర్వాత

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

### స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. మిగతాది 2లో..

# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

- 17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ
- బిఎఎసి సమావేశంలో నిర్ణయం



హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారుమిగతాది 2లో..

# విద్యారంగానికి పెద్దపీట

## ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేంవత్

- ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం
- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు



హైదరాబాద్ మార్చి12(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. మిగతాది 2లో..

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటూగా ఎదుర్కోవాలి
- సిఎల్పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్: మార్చి12(జర్నలిస్ట్ వార్త): అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. మిగతాది 2లో..

# ఈ నెల 25 లోగా కౌంటర్ దాఖలు చేయాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో సుప్రీం కీలక ఆదేశాలు
- అసెంబ్లీ సెక్రెటరికి, తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి నోటీసులు జారీ
- కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ డమాండ్



# డీలిమిటేషన్ పై త్వరలో అఖిలపక్షం

## వివిధ పార్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి బహిరంగ లేఖ



హైదరాబాద్: మార్చి12(జర్నలిస్ట్ వార్త): డీలిమిటేషన్ పై త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. త్వరలో నిర్వహించబోయే అఖిలపక్ష భేటీకి హాజరు కావాల్సిందిగా భట్టి విక్రమార్క, జానారెడ్డి బుధవారం వివిధ రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ రాశారు. కాగా ఇటీవల జరిగిన కేబినేట్ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆ లేఖలో వెల్లడించారు. జనాభా ప్రాతిపదికన జరగబోయే డీలిమిటేషన్ తో తెలంగాణకు అన్యాయం జరగనుందని, జరగబోయే నష్టాన్ని గురించి అన్ని పార్టీలతో చర్చించి ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీల నేతలు హాజరుకావాలని ఆ లేఖలో కోరారు. సమావేశానికి సంబంధించిన తేదీని, వేదికను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. కాగా ఇటీవల సౌత్ లో డీలిమిటేషన్ విధానంపై తీవ్ర చర్చ జరుగుతోంది.

# గవర్నర్ ప్రసంగమా.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీటా?

- ప్రభుత్వం గవర్నర్‌తో అన్నీ అబద్ధాలే చెప్పించింది
- దశదిశ లేని గవర్నర్ ప్రసంగం
- మీడియా పాయింట్‌లో కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్: మార్చి12(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర శాసనసభలో గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా ప్రాథమికంగా రాసిన ఒక ప్రెస్ నోట్‌లా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం చేసినట్లు అనిపించడం లేదని, గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడినట్లు ఉంద ని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అసెం బ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో భాగంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం చేసిన ప్రసంగంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బుధవారం కెటిఆర్ మాట్లాడుతూ గత 15 నెలల పాలనలో ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలమైతే ఒక్క విషయం కూడా నిజం చెప్పకుండా అన్నీ గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ధ్వజమెత్తారు. అసలు గవర్నర్ ప్రసంగానికి దశ, దిశా లేదని వ్యాఖ్యానించారు.

# ప్రజాపాలన కొత్త పుంతలు

(మొదటి పేజీ తరువాయి)

రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.



# విద్యారంగానికి పెద్దపీట

గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రెచర్ స్ట్రెచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రెచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రెచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆరు నెలల తర్వాత

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసప।స ఓతినితిబబి।స ఐ÷ఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

## ఈ నెల 25 లోగా కౌంటర్ దాఖలు చేయాలి

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకోకపోవడంతో కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బుధవారం ఈ పిటిషన్ పై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు పంపింది. ఈ కేసులో అసెంబ్లీ సెక్రెటరీకి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కు, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలతో పాటు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 25లోగా ఎట్టి పరిస్థితుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.కాంగ్రెస్ లో చేరిన తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 15న బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)ను దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికపూడి గాంధీపై కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అన్నింటినీ సుప్రీంకోర్టు కలిపి విచారిస్తోంది.

## గవర్నర్ ప్రసంగమా..గాంధీభవన్‌లో ప్రెస్‌మీటా?

దశ దిశ లేని కేవలం డబ్బాలో గులకరాళ్లు వేసి ఊపితే ఎలాంటి శబ్దం వస్తుందో అలాంటి పరిస్థితే తప్పా మరోమాట లేదని కెటిఆర్ విమర్శల దాడి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటే ఒక్క మాట కూడా ప్రసంగంలో లేదని అన్నారు. కెసిఆర్‌పై కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయలేదని కెటిఆర్ ఆరోపించారు. బీసీలను కులగణన పేరుతో వంచించి, అవమానించారని అన్నారు. ఈ విషయాన్ని తాము చెప్పడం లేదని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అంటే అందుకు ఆయనను సస్పెండ్ చేశారని అన్నారు. కుల గణన పేరుతో బీసీలను వంచించి, మోసం చేసి బీసీల సంఖ్యను తగ్గిస్తే. ఏదో ఉద్ధరించినట్లు సోషల్ జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్.

మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళు_న్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

## త్రిభాషా విధానంపై మరోమారు అక్కసు

### అది బిజెపి విద్యావిధానం అని స్టాలిన్ విమర్శలు

చెన్నై మార్చి12(జర్నలిస్ట్ వార్త):



జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ మరోమారు అక్కసు వెళ్లగక్కారు. దీని అమలుపై కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు సర్కార్‌ల మధ్య కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై డీఎంకే-భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్‌ఈపీపై మరోసారి స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన ఎన్‌ఈపీ.. విద్యా విధానం కాదు. అది భాజపా విధానం. భారత్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశం వారికి లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా హిందీని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది రాష్ట్రంలోని విద్యా వృద్ధిని సమూలంగా నాశనం చేస్తుంది. సామాజిక న్యాయం అందించే రిజర్వేషన్లను ఎన్‌ఈపీ అంగీకరించదు' అని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న స్టాలిన్ ఆరోపించారు. 'ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధిని ఎన్‌ఈపీ వ్యతిరేకిస్తుంది. 3, 5 తరగతులకు పబ్లిక్ బోర్డు పరీక్షలు నిర్వహించి.. విద్యార్థుల వడపోతకు భాజపా ప్రయత్నిస్తోంది. వృత్తి విద్యా పేరుతో కుల విద్యను ప్రవేశపెడుతోంది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా.. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశాన్ని లోక్‌సభలో డీఎంకే ఎంపీ లేవనెత్తారు. తమిళనాడు అధికార పార్టీ డీఎంకే తీరుపై కేంద్రం మండిపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోందని.. భాషా పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. మరోవైపు, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన అంశంపై కూడా ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. దీని ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని.. పార్లమెంట్‌లో సీట్ల సంఖ్య తగ్గుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

----------

## బంగ్లా నుంచి అక్రమ చొరబాట్లు

### 2601 మంది బంగ్లాదేశీయుల అరెస్ట్

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్

న్యూఢిల్లీమార్చి12(జర్నలిస్ట్ వార్త): భారత్‌లోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అరెస్టు చేసినట్లు 2024 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో వీరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రాజ్యసభలో ఈమేరకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్-బంగ్లా సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్‌లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు. బీఎస్ఎఫ్ నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడించారు. గతేడాది ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనమైన అనంతరం తాజాగా ఇరు దేశాల భద్రతా బలగాల అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారుల మధ్య చర్చలు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భారత్-బంగ్లా మధ్యనున్న 4,096 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో కంచె లేని ప్రాంతాల్లో కంచె వేయడానికి అంగీకారం కుదిరిందని పేర్కొన్నారు.

# ఉచిత పథకాలు ఎవరిమ్మన్నారు?



## ఏ రాజకీయ నాయకులనైనా ప్రజలు అడిగారా?

- అసలు ఏ సందర్భంలో ఉచితాలను ప్రకటించారు?
- అధికారం కోసమే పథకాలు ప్రవేశపెట్టారు అంతే
- ప్రజలకు కావలసింది ఉచితాలు కావు
- ఆర్థిక అవసరాలరీత్యా ప్రోత్సాహం మాత్రమే
- ప్రచారమౌతున్న ముఖ్యమంత్రి ప్రస్తావన
- భేదాభిప్రాయాలను గమనిస్తున్న ప్రజానీకం

**హైదరాబాద్/మార్చి12(జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలను వాటికి అలవాటుపడేలా పుణ్యకార్యం తలపెట్టింది రాజకీయ పార్టీల వారే. చరిత్రలో ఎక్కడ రాజకీయ నాయకులను ఉచితలను ప్రవేశపెట్టి ఆర్థిక భారాన్ని పెంచమని విజ్ఞప్తి చేసినవారు ఎవరు లేరు. ఉచిత పథకాలు అనే సంభాషణ ఎక్కడ మొదలైంది. ప్రజలకు పాలకులపై నమ్మకం కోల్పోయినప్పుడు ఆ పార్టీ పరాజితం కావలసిందే తప్పదు. ప్రతి ఎన్నికలకు మధ్య 5 సంవత్సరాల కాలం ఉంటుంది. సాధారణంగా ఓ వ్యక్తి ప్రవర్తన తెలియాలంటే కొన్ని క్షణాలు, లేదా గంటలు, ఇంకా సమయం పడితే కొన్ని రోజులు సరిగ్గా గ్రహిస్తే ఆ వ్యక్తి ప్రవర్తన సులువుగా అర్థమవుతుంది. ఆ తర్వాత ఆ వ్యక్తితో సన్నిహితంగా ఉండాలా? వామ్మో తన ప్రవర్తన బాగాలేదు తనతో స్నేహపూర్వకంగా ఉంటే స్నేహం చేసిన వారికి చెడు పేరు వస్తుందని ముందస్తుగా గ్రహించి ఆ వ్యక్తికి దూరంగా ఉండటం మానవ సహజం. అలాంటప్పుడు ఇరువురు వ్యక్తుల మధ్య స్నేహం కొనసాగాలంటే ఇంతలా సందేహించే తత్వం కలిగిన వారు అంత ఈజీగా నాయకుల్ని ఎన్నుకుంటారా? 5 సంవత్సరాల కాలం పాటు యావత్తు ప్రజానీకాన్ని పరిపాలించే బాధ్యతలు అప్పగించేటప్పుడు ప్రజలు ఇంకా ఎంతగా ఆలోచిస్తారో అర్థం చేసుకోవాలి. ఎన్నికల సమయం వచ్చినప్పుడు అధికారం దక్కించుకోవాలని పోటీ బరిలో నిలిచిన వ్యక్తులు, వారి వ్యక్తిత్వం ఎలాంటిదో తెలిసిన తర్వాతే ప్రజలు అతన్ని ఎన్నుకుంటారు. ప్రస్తుతం రాజకీయాల్లో కొంతకాలంగా కొత్త ట్రెండు ప్రవేశించింది. ఏమాత్రం పని భారం లేకుండా ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఉచితలను ఆస్వాదిస్తూ బ్రతికేస్తే చాలు, ఏ ప్రభుత్వం, ఎలాంటి నాయకత్వం అధికారంలో ఉంటే మాకేంటి అనుకునేంతలా ప్రజానీకాన్ని రాజకీయాలు మార్చేశాయని చర్చ వినిపిస్తోంది. నిజానికి చెప్పాలంటే ప్రజలకు ఇవ్వాల్సింది ఉచితాలు కావు. మొట్టమొదటిగా చదువుకు తగ్గ ఉద్యోగాలు, ఉద్యోగానికి తగిన వేతనాలు, ప్రతి వ్యక్తికి వ్యాపార అవకాశాలు కల్పించడం, ముఖ్యమంత్రి కుమారుడి నుంచి మొదలుకొని కూలి పని చేసుకునే వారి కుమారుని వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేలా, కుల, మతాలకు అతీతంగా నాణ్యమైన విద్య అందించడం, ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మనిషికి వ్యాపించే ప్రతి రోగానికి సంబంధించిన వైద్య పరికరాలు, మందులు, కార్పొరేట్ వైద్య విధానాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలి, నిత్యవసరాల ధరలు సామాన్యునికి భారం కాకుండా చూడాలి సాధారణంగా ఇలాంటి అవకాశాలు మాత్రమే ప్రజలు కోరుకుంటారు. ఉదాహరణకు గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చిన్నచిన్న వ్యాపారాలకు అణువుగా లక్ష రూపాయల నుంచి 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ లోన్ సదుపాయం కల్పించేవారు. దాంతో లబ్ధిదారులు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడేవారు. గత కొన్ని సంవత్సరాల తరబడి సబ్సిడీ లోన్స్ అనే భాగ్యమే లేకుండా పోయింది. అంటే ఓ వర్గము సొంత తెలివితేటలతో ఆర్థిక అభివృద్ధిని ఆశించే ప్రసక్తి లేకుండా పోయింది. ఇక చదువు విషయానికి వస్తే ఈ పాపం ప్రభుత్వాలకు ఊరికే పోదు. ఒక మండల పరిధిలో పదులలో ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 4 నుంచి 5 మాత్రమే ప్రైవేటు పాఠశాలలు ఉంటాయి. దాదాపు 40 ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థుల సంఖ్య ఉంటుందో, ప్రైవేటు ఒక్క పాఠశాలలోనే అంతమంది విద్యార్థుల సంఖ్య కనిపిస్తుంది. ఎందుకన్న సంగతి ప్రభుత్వాలు ఎప్పుడైనా గుర్తించాయా? ప్రైవేట్ పాఠశాలల్లో ప్రైవేట్ యాజమాన్యం ఏర్పాటు చేసుకున్న పరిసరాలు, పరిశుభ్రత, బాధ్యత ప్రణాళికలు, ఆకర్షించే విధమైన కోర్సులు ఇలాంటివి ప్రవేశపెట్టి ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులను పట్టిపీడిస్తున్నారు. స్టేట్ సిలబస్, ఐబిటీ సిలబస్ ప్రవేశపెట్టి, అన్ని రకాల వ్యవహారాలపై దృష్టి సారించి బడులను తీర్చిదిద్దే అవకాశం తీసుకుంటే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతోమంది విద్యార్థులు చదువుకునేవారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక బారం ఉండేది కాదు. ఒక్క పిల్లాన్ని చదివించాలంటే కుటుంబంలోని తల్లిదండ్రులు తలా ఒక పని వెతుక్కుని సంపాదించి కూడబెట్టి తేనే చదివించే పరిస్థితులు దాపరించాయి. ఇక ఉద్యోగాల పరిస్థితికి వస్తే ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు కంపెనీలు, ప్రైవేట్ వ్యవహారాలు ఎక్కడినుంచి పుట్టుకు వస్తున్నాయి. ఓటు వేసి ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఏ సందర్భంలోనూ వారికి సహకరించే ప్రసక్తి లేకపోవడం వల్లే ఇలాంటి ప్రైవేటీకరణ వ్యవస్థను రూపొందిస్తున్నారు. కార్పొరేషన్ వ్యవస్థ కారణంగా సామాన్యులు అంతరించిపోయే ప్రమాదకర పరిస్థితి చోటుచేసుకుంది.

### గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఉచితాలు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ ఎన్నికల సమయంలో తెలుగు ప్రజలకు 2 రూపాయలకే కిలో బియ్యం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత మరోసారి ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 1 రూపాయికి కిల బియ్యం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రేషన్ బియ్యం ఉచిత పంపిణీ నిర్వహించారు. ఇలాంటి ప్రకటనలు చేసినప్పుడు పార్టీల వారీగా రాష్ట్ర ప్రజలను దాదాపు 10 సంవత్సరాల పాటు ఒక్కో పార్టీ పరిపాలించింది. ఉదాహరణకు తీసుకున్న రేషన్ పంపిణీ నిర్వహణ ప్రజారక్షణ కోసమా? రాజకీయమా? ఏమిటన్న విషయం ప్రశ్నగా మారింది. ఒకవేళ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఉద్దేశిస్తే, ప్రకటించాల్సినవి ఉచితాలు కావు, రాష్ట్ర ప్రజలకు జీవనోపాధిని కల్పించి, ప్రోత్సహించాల్సిన సందర్భంలో ఉచితలను ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వమైనా ప్రజల్ని ఎదురుచూసే మార్గంలోకి తీసుకువచ్చేశారు. ప్రస్తుతం అదే ట్రెండ్ నడుస్తోందనడానికి ఆశ్చర్యం లేకపోయింది. పూర్తిస్థాయిలో రాజకీయాన్ని వివరించడం అనేది అతి పెద్ద సందర్భం. అందువల్ల కొన్ని ఉదాహరణలు మాత్రమే తీసుకోవాల్సిన పరిస్థితి గత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ద్వేషిస్తూ మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో అల్లుడు బిడ్డ వస్తే, కాళ్లు చాపుకునే పరిస్థితి లేకపోయిందని విమర్శించేవారు. సొంత ఇంటి కల ప్రతి వ్యక్తికి అత్యవసరం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఒక్కొక్కసారి ఒక్కొక్క సందర్భాన్ని వివరించి మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా పార్టీ మారి ఉప ఎన్నికలకు కారణమైన సందర్భంగా హుజురాబాద్ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు అందించి దళితులను ఆదుకుంటామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారు. ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా దళితులందరికీ దళిత బంధు అందించే ప్రసక్తి లేనప్పుడు ప్రకటించడం ఎందుకు? దళిత బంధు ప్రకటిస్తేనే దళితులంతా ఓటు వేస్తామని ఎక్కడైనా ప్రచారం జరిగిందా? ఎవరి అవసరం కోసం పథకాలను ప్రవేశపెట్టారు? రాజకీయ నాయకులు అధికారం కోసం రాజకీయం చేస్తూ నూతన పథకాలను ప్రవేశపెట్టి ప్రస్తుతం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చాల్సిన అవసరం ఏముందని రాజకీయ విశ్లేషకులు ఇప్పటికీ విమర్శలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారెంటీ పథకాలు అమలు చేయడం సాధ్యం కాదు. అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చాల్సిన పరిస్థితి, ప్రమాదం ఉందని గ్రహించి ప్రస్తావించిన సందర్భాలు సోషల్ మీడియా ద్వారా జోరుగా ప్రచారం జరుగుతున్నాయి.

### ముఖ్యమంత్రి ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?

తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా పాదయాత్రను ప్రారంభించి అనేక రకాల హామీలను ప్రజల ముందు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ప్రస్తుతం పథకాలను ప్రవేశపెట్టాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది ఏం చేయలేమని చేతులెత్తేస్తే ఎలా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు? రోగం వచ్చిందని కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్నట్లుగా ఈ ప్రభుత్వం తయారైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసినా ఇచ్చిన హామీల్లో కాస్తో కోస్తో పనులు చేశారు. వరంగల్ జిల్లాలో భూమిలేని నిరుపేదలను గుర్తించి 131 మందికి 343. 39 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. పంపిణీ చేసిన భూమిలో కేవలం 21 ఎకరం మాత్రమే ప్రభుత్వ భూమిని గుర్తించారు. మిగతా భూమి మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి పంపిణీ చేసింది. ఇలాంటి చెప్పుకోదగ్గ వ్యవహారాలను కల్పించి 10 సంవత్సరాలపాటు పరిపాలన అందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరం మాత్రమే పూర్తి చేసుకుంది. ఇంతలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంటే 5 సంవత్సరాలు పరిపాలన కొనసాగినట్టేనా? అన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా ఉచితలను పక్కనపెట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రజలను ప్రోత్సహించే విధంగా ఆర్థిక అభివృద్ధి పరమైన చేయూతనిచ్చి ప్రజలను ప్రోత్సహించాలి. వీలు కానీ హామీలను ప్రవేశపెట్టి చేతులెత్తేయడం కాదు ప్రజలకు కావలసింది. చదువుకున్న వారికి విద్యా అర్హతలు బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, వ్యాపారాల రీత్యా మళ్లీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ ప్రవేశపెట్టాలి, నిత్యవసర ధరలు తగ్గించేందుకు కృషి చేయాలి, ప్రతి ఒక్కరికి పని కల్పించేలా చర్యలు చేపట్టాలని ప్రజాభిప్రాయం వ్యక్తం అవుతోంది.

### స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి

ఎంత చెట్టుకు అంతే గాలి అన్న చందంగా ప్రతీ ఎన్నికల సమయంలో నాయకులంతా ఆ పదవులకు తగినట్టు ఏదో రకంగా ప్రజల్ని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తారు. తనను గెలిపిస్తే అది చేస్తానని, ఇతన్ని గెలిపిస్తే ఇది చేస్తానని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కే ప్రయత్నం చేస్తారు. కనీసం ఈసారైనా నిర్వహించబోయే ఎన్నికల్లో స్థానిక నాయకులైనా సాధ్యం కానీ హామీలు ఇవ్వకుండా స్వచ్ఛందంగా పోటీ చేసే ప్రయత్నాలు చేయాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## ఎన్ఎస్పీ కాలువలో గుర్తు తెలియని శవం



కొణిజర్ల/మార్చి12(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామ శివారులోని ఎన్ ఎస్పీ కాలువలో కొట్టుకొస్తున్న శవాన్ని బుధవారం అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు , వారి సిబ్బంది వాహనంలో ఎక్కించుకొని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ మార్చ్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగుర్తుతెలియని మగశవం కాలువ నీటి ప్రవాహానికి పైఎత్తునుండి,ఖమ్మం వైపు నుండి కొట్టుకొని వస్తుండగా తనికెళ్ళ గ్రామస్తులు కొనిజర్ల పోలీస్ కి సమాచారం ఇవ్వగా వెంటనే అన్నం సేవా ఫౌండేషన్ కి సమాచారమిచ్చి వారితో కలిసి ఎన్ఎస్పి కాల్వ వద్దకు వెళ్లి గుర్తుతెలియని శవం బయటకు తీసినట్లు తెలిపారు. అతని వయస్సు సుమారుగా 40-45 మధ్యలో ఉండును అతని శరీరంపై నలుపు తెలుపు గడులు గల ఫుల్ చేతులు చొక్కా,నలుపు రంగు జీన్స్ ప్యాంటు తెల్లని కట్ బనియన్ రంగు కట్ డ్రాయర్ ధరించి ఉన్నదిఅట్టి శవాన్ని ప్రభుత్వ సోదరి విక్రమించడం తెలిపారు. సేవ చేసేందుకు అన్నం సేవా ఫౌండేషన్ ముందు వరుసలో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



పర్వతగిరి/మార్చి12(జర్నలిస్ట్ వార్త): ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ ఆధ్వర్యంలో సింగారపు రమేష్ నల్ల కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. దీక్షలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేయకముందే గ్రూపు వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ ఉద్యోగాల నియామకాలను చేపట్టడం మాదిగలకు తీరని అన్యాయం చేయడమేనని అన్నారు. అదే విధంగా ఉద్యోగాలలో మా వాటా మాకు వచ్చే విధంగా వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతే నియమించాలని తెలిపారు. మాలల ఎమ్మెల్యేలకు తలొగ్గి ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలన్నీ మాలలు కొల్లగొడుతూ వర్గీకరణ అయినప్పటికీ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బోట్ల కనకరాజు మాదిగ, మాదిగ ఐక్య సంఘం మండల అధ్యక్షులు బొట్ల భాస్కర్ మాదిగ, జిల్లా అనిల్ మాదిగ, చిన్న పెల్లి వెంకన్న మాదిగ, పసుల హరిప్రసాద్ మాదిగ, హర్షం యాకయ్య మాదిగ, చల్ల రాజు మాదిగ, మునిగే శ్రీకాంత్ మాదిగ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల అభివృద్దే లక్ష్యం -ఆడే గజేందర్



బోథ్/మార్చి12(జర్నలిస్ట్ వార్త):ఆదివాసిగ్రామ ప్రజల అభివృద్దే నా లక్ష్యంమని ఆడే గజేందర్ అన్నారు. బుధవారం గత రెండు సంవత్సరాల నుండి నీటి సౌకర్యము లేక ఆదివాసి గ్రామ ప్రజల విన్నపం మేరకు ఆడే గజేందర్ నీటి సమస్యను తీర్చడానికి బోరు రెండు బోరు బావులను వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న విజయ భాస్కర్ రెడ్డి సి అనిల్ బాసెట్టి సుదర్శన్ అమృత రావు పార్టీలు జై అంకుశి శ్రీనివాస్ మరియు సోనాల పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు.కోటాకే కాంగ్రెస్ సీనియర్ నాయకులు. గాడికి పవన్ పరశురాం బాలాజీ సురేందర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా మహిళలు గ్రామస్తులు పాల్గొని ఆడే గజేందర్ కి. కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.



# మన్వీత్ ట్రాక్ రికార్డ్

## కరాటేలో కాంస్య పతకం - 40 మెడల్స్



- తెలుగు బుక్,ఇండియన్,
ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్
-ఏపీజే అబ్దుల్ కలాం
బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం
-విశ్వశాంతి విద్యాలయా విద్యార్థి
మన్వీత్ కు అభినందనల వర్షం



**సత్తుపల్లి/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** మన్విత్ ట్రాక్ రికార్డు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది, అతిచిన్న వయసులోనే తాను సాధించిన పథకాలను చూస్తే ఆశ్చర్యమేస్తుంది.40 మెడల్స్, తెలుగు బుక్కు ఆఫ్ రికార్డ్స్,ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్,ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏపీజే అబ్దుల్ కలాం బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం కల్పించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వశాంతి విద్యాలయా విద్యార్థి మన్వీత్ అభినందనలు వర్షం కురిపించారు.

హైదరాబాద్ గచ్చీ బౌళి స్టేడియంలో సోమవారం జరిగిన తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి పోటీలో స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి చెందిన 6వ తరగతి విద్యార్థి బోర్ర మన్విత్ కాంస్య పథకం సాధించాడు.తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహేష్ కుమార్ గౌడ్, నరసింహారెడ్డి ఈ సందర్భంగా మన్విత్ కు మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. బుధవారం విశ్వశాంతి లో జరిగిన అభినందన సభలో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు మన్విత్ కు, అతనికి కరాటే లో శిక్షణ ఇచ్చిన మాస్టర్ పిచ్చయ్యకు అభినందనలు తెలిపారు. మన్విత్ అతి చిన్న వయసులోనే (8 సంవత్సరాలు) ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ సాధించాడు. కరాటే లో 40 వరకు మెడల్స్ సాధించాడు. తన ప్రతిభతో ఇప్పటి వరకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ,ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏపీజే అబ్దుల్ కలాం బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# వైద్య శాఖలో ఏం జరుగుతోంది?

## మెరుగైన వైద్యం కొనుక్కోవాల్సిందే

- పదులలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్
- వందల సంఖ్యలో ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్
- ఆరోగ్యశ్రీ వర్తించే హాస్పిటల్స్ ఎన్ని ఉన్నాయి?
- ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించిన బాధితులేవారు?
- హాస్పిటల్లలో క్లైమ్ చేసిన బడ్జెట్ ఎంత?



**వరంగల్/మార్చి12(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లాలో ఎక్కడ చూసినా మెరుగైన వైద్యం కొనుక్కోవాల్సి వస్తుంది. నాణ్యత గల వైద్య సేవలు అందిస్తూ, సకల సౌకర్యాలను ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద ఏర్పాటు చేయకుండా ఆరోగ్యశాఖ ఏం చేస్తుందని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ వర్తిస్తున్నాయి. మెరుగైన వైద్య సేవలు కొనుక్కోవాలంటే ఆర్థికం లేని నిరుపేద కుటుంబాల వారికి గతంలో ప్రభుత్వం కల్పించిన ఆరోగ్యశ్రీ మాత్రమే చేత పట్టుకుని వెళుతున్నారు. ఆ కార్డు ఏ ఏ హాస్పిటల్లో పనిచేస్తుంది. వచ్చిన రోగానికి అయ్యే ఖర్చు ఎంత? ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఆయా హాస్పిటల్స్ పెడుతున్న బిల్స్ ఎంత? ఎవరికి తెలియని పరిస్థితి దాపురించింది. మొత్తం వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కార్డుపై వైద్య సేవలు పొందిన వారికి ఎంత బడ్జెట్ విడుదల చేశారో తెలియాల్సి ఉంది. వరంగల్ జిల్లా పరిధిలో ప్రభుత్వ హాస్పిటల్స్ పదుల సంఖ్యలో ఉంటే ప్రైవేటు హాస్పిటల్స్ వందల సంఖ్యలో ఉన్నాయి. అందులో ఆరోగ్యశాఖ అనుమతులు పొంది ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ హాస్పిటల్స్ వరంగల్ నగర ప్రాంతంలో మొత్తం174 హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ ఏర్పడ్డాయి. మొత్తం వరంగల్ జిల్లా పరిధిలో 227 ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్స్ సెంటర్స్ ఉన్నాయి. అందులో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలను తూచా తప్పకుండా పాటించేవారు ఎంతమంది ఉన్నారు. అంగట్లో అన్ని ఉన్నా బేరం చేస్తున్న వారి నోరు మంచిది కాక వట్టి చేతులతో ఇంటికి వెళ్లినట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హాస్పిటల్స్ ఉన్నప్పటికీ ప్రతి అవసరానికి ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్స్ సెంటర్స్ సంప్రదించాల్సిందే. ఏదైనా స్కానింగ్స్, ఎక్సరేలు, వివిధ రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, డిజిటల్ స్కానింగ్ వంటి అవసరాల రిత్యా ప్రభుత్వ ఆస్పత్రుల డాక్టర్లు, మరి ఏదైనా క్లినిక్ సెంటర్ల వద్దకు వెళితే వారైన ఒకే సిద్ధాంతం పాటిస్తుంటారు. ప్రమాదవశాత్తు ఏదైనా గాయం జరిగిన, అనారోగ్య సమస్య ఎదురైనా వివిధ రకాల డిసీస్ పేర్లు చెప్పి వైద్య పరీక్షలు చేయించుకున్న తర్వాత వైద్యం చేస్తామని చెప్పేస్తారు. ఎక్కడికి వెళ్లాలని వారినే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు మందలించగా వరంగల్ నగరంలోని ఫలానా హాస్పిటల్, డయాగ్నొస్టిక్ సెంటర్ వద్దకు వెళితే రాసి ఇచ్చిన చీటీ అక్కడ ఇవ్వండి పూర్తిగా వారే చూసుకుంటారు. ఇక్కడ నుంచి పంపిస్తున్నాము కాబట్టి తక్కువ ఖర్చుతోనే పరీక్షలు నిర్వహిస్తారు వెళ్ళమని చెబుతారు. అక్కడకు వెళితే మరో కథ కొనసాగుతోంది. పంపించిన వారి రుసుము, పరీక్షించిన వారి రుసుము, హాస్పిటల్ మెయింటెనెన్స్ మొత్తం కలిపి సంప్రదించిన బాధితుల వద్దనే ఆర్థికాన్ని గుంజేస్తారు. ఇది గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోందని చెప్పాలి. అందుకు నిదర్శనంగా ఒకరిని చూసి మరొకరు వివిధ రకాల హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ పుట్టుకు వస్తున్నాయి. ఈ లెక్కన
సగటున ఒక్కరోజు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడానికి, వైద్యం చేయించుకోవడానికి వేల సంఖ్యలో బాధితులు హాస్పిటల్స్ కి వెళుతున్నారు. వాతావరణంలో అనేక మార్పులు కలుగుతున్నాయి. గతంలో శివరాత్రి వచ్చిందంటే చలి పూర్తిగా తగ్గుముఖం పట్టేది. ప్రస్తుతం వేసవికాలం సమీపించింది అన్న మాటే కానీ, తెల్లవారుజామున విపరీతమైన చలి సంతరిస్తుంది. దీంతో ప్రజలకు వివిధ రకాల అనారోగ్య సమస్యలు వ్యాపిస్తున్నాయి. దాదాపుగా ఇటీవల కాలంలో అనేకమందికి చలి జ్వరాలు, జలుబు, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తి ఆర్ఎంపీల వద్ద నుంచి మొదలుకొని ఎంబిబిఎస్, ఎండీ డాక్టర్ల వరకు ఏర్పాటు చేసుకున్న హాస్పిటల్స్ కు వెళ్లి సమస్యలు చెప్పుకుంటున్నారు. వారందించే వైద్య సేవలకు ఖరీదు ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ హాస్పిటల్స్ వెళ్తే అక్కడ సరైన వసతులు లేక తిరిగి ప్రైవేట్ హాస్పిటల్స్ కి పంపిస్తారు. అక్కడ ఇక్కడ తిరగడం కంటే ఒకే చోటుకి వెళ్లి అప్పుచేసినా సరే ఆరోగ్యం బాగు చేసుకుందామని భావించుకునేవారు ప్రైవేట్ హాస్పిటల్ చేరుకుని మెరుగైన వైద్య సేవలు కొనుక్కుంటున్నారు. ఇలాంటి పరిస్థితులపై ఆరోగ్యశాఖతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి తెలిసిన విషయమే. అయినప్పటికీ కాస్తయినా కనికరం లేని విధంగా ఎవరు పట్టించుకోవడం లేదు. కనీసం గ్రామాల వారిగా ప్రజలకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు ఒక్కటైన నిర్వహించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయక, అనారోగ్య సమస్యల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించక, ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ఆరోగ్యశాఖలో ఏం చేస్తుందో ప్రజలకు తెలియని అయోమయ పరిస్థితిలో పడ్డారు. నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. అదే నర్సంపేట డివిజన్ పరిధిలో 49 ప్రైవేటు హాస్పిటల్స్ ఉన్నాయి. చాలా కాలంగా డివిజన్ల వారీగా స్థిరపడిన డాక్టర్లు ఏర్పాటు చేసుకున్న హాస్పిటల్స్ కాదని ప్రభుత్వం పెట్టిన మెడికల్ కళాశాలకు వెళ్లే అవకాశం ఉంటుందా? ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం కొనుక్కోవడానికి అలవాటు పడినారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో 3 హాస్పిటల్స్ ఒకటి డయాగ్నొస్టిక్ సెంటర్ ఉన్నాయి. ప్రస్తుతం ఆరోగ్యశాఖ అనుమతితో ఏర్పాటు చేసుకున్న హాస్పిటల్స్ వందల సంఖ్యలో ఉన్నప్పటికీ ఇవే కాకుండా అనేక హాస్పిటల్స్ పర్మిషన్ లేకుండా కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో సంవత్సరాల తరబడి అనుమతులు లేని హాస్పిటల్స్ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ నిబంధనలకు గండి కొడుతున్నారు. తమ ఇష్టానికి వ్యవహరిస్తూ అనారోగ్య సమస్యతో వచ్చిన వారిని పార్టీ పీడిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వేల రూపాయలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా వారు ఏదైనా సందర్భంలో వరంగల్ జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షణ నిర్వహిస్తే, అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న వ్యవహారాలపై ఎలాంటి చర్యలు తీసుకోరు. ఎవరైనా ప్రశ్నిస్తే సులువైన సమాధానం చెప్పి చేతులు దులుపుకుంటారు. ఫలానా హాస్పిటల్ పర్మిషన్ లేకుండా కొనసాగుతుంది. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఎవరైనా వివరణ కోరితే, నేరుగా చర్యలు తీసుకోవడం సాధ్యం కాదు, పర్మిషన్ తీసుకోవాలని హెచ్చరిస్తూ వారికి నోటీసులు జారీ చేశామని చెబుతారు. దీంతో ప్రశ్నించేవారు సైతం నిరాశకు గురవుతారు. వైద్య వ్యవస్థలో అందరూ ఒక్కటే.. ఎవరి వద్దకు వెళ్లి ఫిర్యాదు చేసిన, ఎవరిపై ఆరోపణలు చేసిన ఫలితమే ఉండదని భావించి పట్టింపు లేనట్లుగా ప్రతి ఒక్కరూ వ్యవహరిస్తూ ఉంటారు. గత కొంతకాలం క్రితం వరంగల్ జిల్లా హెల్త్ అండ్ ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సాంబశివరావు ఇప్పటివరకు ఎన్ని హాస్పిటల్స్ విజిట్ చేశారు? ఎక్కడ పర్మిషన్ లేని హాస్పిటల్స్ నిర్వహిస్తున్నారని గుర్తించారో? ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియాల్సి ఉంది.



# ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

### - ఇంటింటికి కరపత్రాలు పంపిణీ - గ్రామ కార్యదర్శికి వినతి పత్రం



**తల్లాడ/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ బుధవారం సిపిఎం నాయకులు తల్లాడ మండలం అన్నారుగూడెంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలకు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల్ రామలింగేశ్వర్ రావు మాట్లాడుతూ ఆరు పథకాల్లో 2 లక్షల రైతు రుణమాఫీ, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 2 లక్షల ఉద్యోగాలు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, భూమిలేని పేదలందరికీ భూ పంపిణీ,18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరికీ స్కూటీ, 4,000 పెన్షన్ అందిస్తామని గ్యారంటీగా వంద రోజుల్లో అమలుచేస్తామని వాగ్దానం చేశారు. నేటికి 450 రోజులైనా అమలు చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో అర్హులైన ప్రజలందరినీ సమీకరించి, పథకాలు అమలయ్యే వరకు సిపిఎం ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు, పార్టీ శాఖ కార్యదర్శి పులి వెంకట నర్సయ్య, ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల కోటమ్మ, అమరలపూడి భవాని, తుల్లూరి కృష్ణయ్య, తుమ్మలపల్లి వెంకటయ్య, పాష, ఎస్కే షరీఫ్, పడాల సత్యం, షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు

# వంటకార్మికులకు బిల్లులు మంజూరుచేయాలి



సత్తుపల్లి/మార్చి12(జర్నలిస్ట్ వార్త):వంట కార్మికులకు బిల్లులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ నాయకులు నిమ్మకూరి రామకృష్ణ అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గం కేంద్రంలో మధ్యాన్న బోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు నిమ్మకూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రూ.10000 వేతనంగా ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు మార్చిపోయారని అన్నారు. ఈ పథకానికి నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# మధిరలో ఒకేరోజు ఐదు చోట్ల పగిలిన మిషన్ భగీరథ పైపులు





మధిర/మార్చి12(జర్నలిస్ట్ వార్త):మధిర మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం ఒకేసారిగా 5చోట్ల మిషన్ భగీరథ పైపులు పగిలిపోయాయి మధిర క్లబ్ కాంప్లెక్స్, తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర,కాంగ్రెస్ ఆఫీస్ ఎదురుగా మిషన్ భగీరథ పైపులు పగిలి మెయిన్ రోడ్డు మొత్తం వాటర్ ప్రవహిస్తుంది. చిన్నపాటి కాలువ లాగా తయారయింది. దీనికి ముఖ్య కారణం ఎక్కువగా ఫోర్స్ రావడమేనని, మిషన్ భగీరథ లోని పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మున్సిపల్ పల్ ప్రజలవాపోతున్నారు.మున్సిపాలిటీలోని పగిలిన పైపులైను వెంటనే మరమ్మత్తులు నిర్వహించి త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సైలో బంకర్ తీసివేయాలంటూ రైలు పట్టాల పై ఆందోళన





సత్తుపల్లి/మార్చి12(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం వద్ద నెల రోజులుగా చేస్తున్నా నిరసన దీక్ష బుధవారం ఉదృతంగా మారింది రైలు పట్టాలపై మహిళలు చిన్నారులు పురుగుమందు డబ్బాలతో నిరసన చేపట్టారు. సైలబంకర్ తీసివేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. తాము ఎన్నో రోజులుగా పోరాటం చేస్తున్న కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తమ సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించకపోతే ఆత్మహత్యలకు పాల్పడతామని హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



**రాయపర్తి/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ,కందికట్ల శ్రీనివాస్ మాదిగ, గాదే సురేష్ మాదిగ,తాటికల మహేష్ మాదిగ,ఐత చరణ్ మాదిగ, గాదె యాకయ్య మాదిగ,ఐత సందీప్ మాదిగ, ఎలుకట్టే అజయ్ మాదిగ, నరసింహమూర్తి,నూనె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు

### బావిలో పడి వ్యక్తి మృతి





**చెన్నారావుపేట/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి చనిపోయిన సంఘటన చెన్నారావుపేట మండలంలో ని జల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం జల్లి గ్రామానికి చెందిన తొగురు జైపాల్ రెడ్డి 46 బుధవారం ఉదయం వాకింగ్ వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యుల ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ దొరకలేదు. దాంతో వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి అనుమానంగా బావిలో చూడగా మృతదేహం కనిపించింది. మృతుడికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. మృతుని భార్య సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## ఇంటర్న్ షిప్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి

### -పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ



భూపాలపల్లి/మార్చి12( జర్నలిస్ట్ వార్త): మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. దరఖాస్తు చేయుటకు ఈ నెల 31వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు, 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఇంటర్న్ షిప్స్ కు అవకాశం కల్పించ బడుతుందని ఆయన బుధవారం తెలిపారు. యువత సొంత రాష్ట్రంలో కానీ లేదా ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, నమోదుకు pminternship.mca.gov.in ఆన్లైన్ లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్స్ కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు 21-24 మధ్య వయస్సు కలిగి ఉండాలని, 10వతరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ అందచేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని పొలాలకు మళ్లిస్తే కఠిన చర్యలు



**రాయపర్తి/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎస్సారెస్పీ నీటిని పొలాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఏం శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ఆదేశాల మేరకు మండలంలోని గట్టికల్ పానిష్ తండా,జయరాం తండా,ఊకల్ గ్రామ రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సొంత పనుల నిమిత్తం ఎస్సారె-స్పీ నీటిని ఎటువంటి అనుమతులు లేకుండా మళ్లించడం చేయకూడదని అన్నారు.నీటి పైపులను పగల కొట్టి నీటిని పొలాలకు మళ్లించడం చేయకూడదని,ఎవరైనా చేసినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు పేట్టడం జరుగుతుందని హెచ్చరించారు.అనంతరం గ్రామాల రైతులు సాగునీటి సమస్య గురించి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్ నాయక్, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం,ఇరిగేషన్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు



రాయపర్తి/మార్చి12 (జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొండాపురం,ఊకల్,వెంకటేశ్వర పల్లి గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ అధికారులతో మాట్లాడి బుధవారం బస్సు సౌకర్యాన్ని కల్పించారు. సరైన బస్సు సౌకర్యం లేక ఇన్ని రోజులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా గోడు తెలుసుకున్న ఎమ్మెల్యే మా గ్రామాలకు ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా వచ్చిన బస్సుకు వెంకటేశ్వర పల్లి గ్రామంలోని గ్రామస్తులు వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు మామిడి తోరణాలు కట్టి కొబ్బరికాయలు కొట్టి బస్సును స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కేసని వెంకట్ రెడ్డి కుందూరు భీష్మ రెడ్డి సతీష్ రెడ్డి మంద యాకూబ్ రెడ్డి మంద శ్రీనివాస రెడ్డి కొనుకటి రవీందర్ గిరుక సాంబయ్య మంద శ్రీనాథ్ కుమార్ స్వామి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పేదోడి కుటుంబానికి సంజీవనిలా ఎల్ఓసి చెక్కు పనిచేస్తుంది -ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** పేదోడి కుటుంబానికి సంజీవనిలా ఎల్ఓసి చెక్కు పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. బుధవారం బాధిత కుటుంబానికి ఎల్ఓసి చెక్కును అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారణ విషయాన్నీ స్థానిక కాంగ్రెస్ నేతలు తన దృష్టికి తీసుకురాగ తక్షణమే నిమ్స్ ఆసుపత్రి, సెక్రటేరియట్ అధికారులతో మాట్లాడి . గంటల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి రూ.1,30,000/- ల విలువైన చెక్కును మంజూరు చేపించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పే దొరికి ఆపదల్లో సంజీవని లాగా ఎల్ఓసి చెక్ పనిచేస్తుందన్నారు.

# పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలి

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్





కల్లూరు/మార్చి12(జర్నలిస్ట్ వార్త): జరగనున్న రాత పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద అన్నారు. బుధవారం ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సుమారు 355 మంది10 వతరగతి విద్యార్థులకు సత్తుపల్లి ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్ లు డాక్టర్ దయానంద్ అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 10 వతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, మంచిర్యాంకులు సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్యాడ్ గిఫ్ట్ ను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఈ దేశంలో గొప్ప గొప్ప స్థాయికి ఎదిగారని మీరు కూడా ముందు ముందు మంచి భవిష్యత్తులో నిలబడాలని సూచించారు. మీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , నేను ఈ ప్యాడ్లు అందిస్తున్నాంమన్నారు.మేము గెలిచిన తర్వాత ఈ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రైతు అనే నినాదంతో ముందుకు సాగటం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కు ధన్యవాదాలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శన, ఉపాధ్యాయుల పాటలతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి వో రాజేంద్ర ప్రసాద్ , యం ఈ వో , గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,కల్లూరు మార్కెట్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, లక్కినేని కృష్ణ , ఏనుగు సత్యం బాబు, పాపబత్తిన నగేష్,ఆళ్లకుంట నరసింహారావు,మట్టా రామకృష్ణ,కల్లూరు మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, కల్లూరు మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

### -మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్



**వరంగల్ /మార్చి12(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా కేంద్రం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమం ఎంఆర్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరంగల్ మండల ఇన్చార్జ్ ఈసంపల్లి రాజు మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగు అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టలన్నారు.జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా తామాషా వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు పోరాటం ఆగదని,
రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మామునూరు అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ మాదాసి సుధాకర్ మాదిగ ఎంఈఎఫ్ జిల్లా నాయకులు జన్మ శ్రీనివాస్ మాదిగ జన్ను ఆనంద్ మాదిగ నమిండ్ల సంపత్ మాదిగ నక్క రాజు మాదిగ ఎంఎస్పి మండల సీనియర్ నాయకులు బిర్రు కొమురయ్య మాదిగ బండ చంద్రమౌళి మాదిగ పోలేపాక చిన్న మాదిగ చిట్యాల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నేటి పాఠశాల వార్షికోత్సవానికి హాజరుకండి

### - బూర్గుమళ్ళ యుపిఎస్ స్కూల్ డే వేడుకలు

పర్వతగిరి/మార్చి12(జర్నలిస్ట్ వార్త): మండలంలోని బూర్గుమళ్ళ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం నిర్వహించనున్నట్టు పాఠశాల హెచ్ఎం మడత శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ1952వ, సంవత్సరంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధనలో ముందుకు దూసుకెళ్తుందని తెలిపారు. గతంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, రాజకీయ రంగంలో, ఉద్యోగ రంగంలో, పలు రంగాల్లో స్థిరపడిన వారు ఉన్నారని పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులతో నృత్యం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలే వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం గమనార్హం.

## వేణును అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



పర్వతగిరి/మార్చి12(జర్నలిస్ట్ వార్త): టీజీపీఎస్సీ ద్వారా వెలువడిన జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్ లో ప్రతిభ కనబరిచిన పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఎన్నమనేని వేణు జూనియర్ లెక్చరర్ గా సెలెక్ట్ అయ్యారు. మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారు నియామక పత్రాన్ని అందుకున్నారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వర్తించనున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనకు ఎంతో ఇష్టమైన అధ్యాపక వృత్తిలో,సొంత జిల్లాకు తన సేవలు అందించే అవకాశం లభించడం తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి గ్రామ ప్రజలు ఎన్నమనేని వేణుకు అభినందనలు తెలియజేశారు.

# క్రమపద్ధతిలో ఖమ్మం నగరఅభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





ఖమ్మం/మార్చి12(జర్నలిస్ట్ వార్త):
ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.

గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు.

ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డీఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు.

ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనులలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూపంపిణీ చేస్తామని అన్నారు.

రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు.



మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందనిగుర్తు చేశారు.

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ

ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుద్ధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటామన్నారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు



మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు.

### ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ

ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు.

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ

డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

### ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ

గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి



నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరథుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు.

### ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ

ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పెరుగుతున్న ఆశావహులు

**- సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులకు పోటీ**

**- వివిధ రకాల కార్యక్రమాలతో ప్రజల ముందుకు**

**- తలలో నాలుకలా మెదులుతున్న వైనం**



**పర్వతగిరి/మార్చి12(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక ఎన్నికలు ఆలస్యం చేసే కొద్దీ గ్రామాల్లో ఆశావహులు పెరుగుతున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులకు పోటీ చేసేందుకు పలువురు నాయకులు ఎవరి మార్గాల్లో వారు ప్రయత్నిస్తున్నారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న పలు కార్యక్రమాల్లో ఆశవహులు పాల్గొంటూ గ్రామస్తులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. మండల పరిధిలో ఏ కార్యక్రమం జరిగినా కనిపించేలా టైం టేబుల్ ప్లాన్ చేసుకుంటున్నారు. వివాహ ది శుభకార్యాలతో పాటు ఎవరైనా మరణించిన వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్నారు. కొంతమంది చేతనైన సాయం నగదు రూపం, బియ్యం రూపంలో అందించి చేయూతనిస్తున్నారు. అధికార పార్టీకి చెందినవారు ఎమ్మెల్యే ఇతర పెద్ద నాయకులు వారి గ్రామాలకు, మండలాలకు వచ్చిన సందర్భంలో హడావిడి చేస్తూ వారి దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఆశావహులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టే పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వారు చేపట్టే పలు కార్యక్రమాలు ప్రచారం చేసుకోవడానికి సోషల్ మీడియాను విరివిగా వినియోగిస్తున్నారు. ఆయా నెలల్లో వచ్చే పలు దినోత్సవాలకు వాటి విశేషాలతో పాటు వీరి ఫోటోలను జోడించి సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యేలా చేస్తున్నారు. గ్రామాల్లో తమ వర్గాలను ఏర్పాటు చేసుకోవడం వారికి అవసరమైన చిన్నపాటి ఖర్చులను అందించడం తదితరాలను చేపడుతున్నారు.

### రిజర్వేషన్లు ఖరారు కాకపోయినా పర్వాలేదు

స్థానిక ఎన్నికలకు గాను ఇప్పటివరకు రిజర్వేషన్లు ఖరారు కాకపోయినా పర్వాలేదు ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలను వదిలిపెట్టడం లేదు. సాధారణంగా ఒక స్థానంలో జనరల్ లేదా మహిళకు రిజర్వేషన్ ఖరారయ్యే అవకాశాలు ఉంటాయి. జనరల్ అయితే భర్త, మహిళ అయితే భార్యతో పాటు ఇతర కుటుంబ సభ్యులను సైతం పోటీల్లో నిలబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ చట్టాన్ని పునరుద్ధరణ చేసి స్థానిక ఎన్నికలకు రెండు దపాలపాటు అవే రిజర్వేషన్లు వర్తించేలా చట్టంలో సవరణ చేశారు. కానీ ప్రభుత్వం మారడంతో గత రిజర్వేషన్లను యధావిధిగా కొనసాగిస్తారా? లేక రిజర్వేషన్లను మారుస్తారా? అన్న విషయం సస్పెన్స్ గా మిగిలింది. దీంతోపాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఎన్నికల కంటే ముందు చెప్పిన ప్రభుత్వం ఇటీవల కులగణన చేపట్టింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన అనంతరం రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేయనుంది.

### నిధులు సమీకరించుకుంటున్న నాయకులు

ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు అంటేనే ఖర్చుతో కూడుకున్న విషయం అందరికీ తెలిసిందే. స్థానిక ఎన్నికలకు సైతం పోటాపోటీగా ఖర్చులు పెట్టాల్సిన పరిస్థితి వస్తే తగ్గేదె లే అంటూ పోటీకి సిద్ధమైన ఆశావహులు నిధులను సమీకరించుకుంటున్నారు. తమ పరిధిలో వీలైనంతవరకు పోగు చేసుకుంటున్నారనే చెప్పాలి. భూములు, ప్లాట్లు విక్రయించడం, వీలైతే తనఖా పెట్టడం లాంటివి చేపట్టి నిధులను జమ చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసే కొద్దీ ఆశావాహులు మరింత పెరిగే అవకాశం ఏర్పడుతుంది. జూన్ లేదా జూలై నెలలో స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ పడే అవకాశాలు ఉండడంతో ఆశావాహులంతా నాయకుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.

# రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతకు ఓ అవకాశం

**- వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుల కుల్ల యాకాంతం**

వర్ధన్నపేట/మార్చి12(జర్నలిస్ట్ వార్త):
రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఒక మంచి అవకాశమని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం అన్నారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు కోటి మందికి పైగా యువత ఉన్నారు. అంటే రాష్ట్ర జనాభాలో 27 శాతం యువత ఉన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర దశను దిశను మార్చగల శక్తి యువతకు మాత్రమే ఉంటుందని చెప్పారు. గత పదేళ్ల కాలంలో విద్య, ఉపాధి, మౌలిక వనరుల కల్పనలో జరిగిన అలసత్వం మూలంగా యువత పాలన మారాలని అనుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి యువత మద్దతు ఇచ్చిన కారణంగానే కాంగ్రెస్ గెలుపొందిందని గుర్తు చేశారు.యువత కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు తోడ్పడేలా కొత్త పథకాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ఒకవైపు యువతకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం క్రమ బద్ధంగా జాబ్ క్యాలెండర్ ద్వారా నోటిఫికేషన్ లు ఇస్తూ,



ఉద్యోగ నియామకాలు చేస్తూనే, మరోపక్క నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికై ఒక్కొక్కరికి రూపాయలు 3 లక్షల చొప్పున 5 లక్షల మందికి అర్హులైన నిరుద్యోగులకు 6000 కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం కోసం కేటాయించడం హర్షణీయం అన్నారు. కోటి ఆశలతో పాలన మారాలని కలలుగన్న యువతకు ఇది ఒక చక్కని అవకాశంగా వారు భావించారు. మార్చి15 నుంచి దరఖాస్తులు మొదలు కాబోతున్నాయని, అర్హత కలిగిన వాళ్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒకవైపు ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే, ఈ ఉపాధి అవకాశం కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగం, ఉపాధి ఏదైనా ఒక మార్పు కోసం జరిగే ప్రయత్నంలో యువత భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్య ఉప కేంద్రాలలో పర్యటించిన వరంగల్ డిఎంహెచ్ఓ బి. సాంబశివరావు








**వరంగల్/మార్చి12(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ ఆరోగ్య ఉప కేంద్రం ధర్మారం, ఆరోగ్య ఉప కేంద్రం మహేశ్వరం అంగన్వాడి సెంటర్ లలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పర్యటించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సమయపాలనపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి, తగిన చికిత్సలు అందించాలని ఆదేశించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని పేర్కొన్నారు. అందువల్ల సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సిబ్బంది విధుల పట్ల సలహాలు, సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడి సెంటర్లో పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలించి అంగన్వాడి సిబ్బందికి సూచనలు చేశారు. సఖి సెంటర్ నుంచి వచ్చేసిన సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం సఖి సెంటర్ సేవలు తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం సఖీ సెంటర్ చేస్తున్న సేవల క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురైన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డిఐఓ డాక్టర్ ప్రకాష్, డెమో అనిల్ కుమార్, ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇనుపరాతి గుట్ట భూములపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



హనుమకొండ/మార్చి12(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, దేవునూరు గ్రామాల్లో విస్తరించి ఉన్న ఇనుపరాతి గుట్ట పరిధిలోని వ్యవసాయ పట్టాభూములపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ల్యాండ్ సర్వే విభాగం ఏడి శ్రీనివాసులు, ధర్మసాగర్ తహశీల్దార్ గుత్తికొండ సదానందం, అటవీ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల సర్వే, సంబంధిత రైతుల గుర్తింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పలు గ్రామాలకు చెందిన రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఉండి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని వారి భూములను కూడా అటవీ శాఖ తమ ఆధీనంలోకి తీసుకోగా, వాటిని తిరిగి గుర్తించి ఆ పట్టా భూములను రైతులకు స్వాధీన పరచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు చెందిన 45 ఎకరాల వ్యవసాయ భూమిని వారి ఆధీనంలోనే ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, వేలేరు తహశీల్దార్ కోమి, అటవీ, సర్వే, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లక్షా 62 వేల ఉద్యోగాలు ఇస్తే

## కాంగ్రెస్ 5 వేల ఉద్యోగాలు ఇవ్వలేదు:హరీష్ రావు

హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త):



కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చుకుంటూ ఇంకెంత కాలం డప్పు కొట్టుకుంటావు అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించారు. ఏడాదిన్నరగా సిఎం ఇస్తున్న నియామక పత్రాలు అన్ని కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే కదా అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కెసిఆర్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన పాలిటెక్నిక్ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్లకు, పెట్టిన పరీక్షలకు నియాక పత్రాలు ఇచ్చారని అన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవం అని చెప్పారు. ఏడాదిన్నర కాలంలో నోటిఫికేషన్ల ద్వారా రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉద్యోగాలు 5, 6 వేలు మించి లేదనేది వాస్తవం అని పేర్కొన్నారు. 95 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు దక్కేలా కెసిఆర్ రాష్ట్రపతి ఉత్తర్వులు సాధించారని గుర్తు చేశారు.

# సిఎం పై అనుచిత వ్యాఖ్యలు..యూట్యూబర్ల అరెస్ట్

హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త):



సామాజిక మాధ్యమాల్లో సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో కూడిన వీడియో పోస్టు చేసిన ఇద్దరు యూట్యూ బర్లను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుచగా వారికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సిపి విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. "నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సిఎంను తిడుతున్న వీడియోను పోస్టు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేసినట్టు సీపీ వివరించారు. పల్స్ టివి పేరిట యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్న రేవతి పేరుగల మహిళ ఒక వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో అతను సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్య లు చేశారు.సదరు మహిళా ఉద్దేశపూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించినట్టు తమ దర్యాప్తులో గుర్తించినట్టు సీపీ పేర్కొన్నారు. ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేయడంపై తమకు అందిన ఫిర్యాదు మేరకు పల్స్ టివి చానెల్ సిఈఒ రేవతితో పాటు పల్స్ టివి ప్రతినిధి బండి సంధ్య అలి యాస్ తన్వి యాదవ్‌ను కూడా అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. పల్స్ యూట్యూబ్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్కులు, ఒక లోగో, ఒక రూటర్, 7 సిపియూలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. వీరిద్దరు ఎవరి నుంచి లబ్ధిపొందుతూ ఈ పని చేస్తున్నారనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

**ఆ ఇద్దరికి 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు**

సిఎం ను కించపరిచేలా ఉన్న వీడియోను యూట్యూబ్‌లో పోస్టు చేసిన యూట్యూబర్లు రేవతి, బండి సంధ్యకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వారిద్దరికీ ఈనెల 26 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ సందర్భంగా రేవతి రిమాండ్‌ను రిజక్ట్ చేయాలని ఆమె తరఫు న్యాయవాదులు కోర్టును కోరగా, ఉద్దేశపూర్వకంగా సిఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన వీడియో లను సోషల్ మీడియాలో వైరల్ చేసినట్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బాధ్యతారహిత్యంగా, చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వీరిపై చర్యలు తీసుకోవాల్సిందేనని వాదన లు వినిపించారు. పిపి వాదనలతో ఏకీభవించిన కోర్టు రేవతి, సంధ్య ఇద్దరికీ 14 రోజుల రిమాండ్ విధించగా వారిని జైలుకు తరలించారు.

# తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

## : చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ



**హైదరాబాద్,**మార్చి12(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీా ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఉపాధిహామీ కూలీలకు దిన కూలి 600 ఇవ్వాలి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శుల డిమాండ్







ధర్మసాగర్/మార్చి11(జర్నలిస్ట్ వార్త): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పనిచేసే ప్రతి కూలికి కొలతలతో నిమిత్తం లేకుండా దినకూలి రూ.600 ఇవ్వాలని, పనిచేసిన కూలీలకు పేస్లిప్పు ఇవ్వాలని, పనిచేసే చోట నీడ -మంచినీటి వసతి కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బి కే ఎం యు) హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునిగాల బిక్షపతి, కర్రే లక్ష్మణులు, బొట్టు బిక్షపతి ప్రభుత్వాన్ని, జిల్లా అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న చోట పనులను పరిశీలించి కూలీల ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలతో, వారి సమస్యలపై అధికారులతో మాట్లాడారు. ఎర్రటి ఎండలు కూలీలు గట్టి నేలపై పనిచేస్తున్నారని, నీడ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు వంటివి లేవని పనిముట్లు లేక అవస్థలు పడుతున్నారని, చట్టంలో చెప్పినట్టుగా కనీస సౌకర్యాలు లేనందున కూలీలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన దిన కూలి కనీసం 374 రూపాయలు కూడా అమలు కావట్లేదని అన్నారు. పని అడిగిన అందరికీ పని చూపెట్టాలని, టెక్నికల్ సమస్యలతో ఇబ్బందులు పెడుతున్న సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకుల డిమాండ్ చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు.గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల కూలీల కొనుగోలు శక్తి ఎంతో కొంత పెరిగింది వాస్తవమని, ఇలాంటి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని, అట్టి ప్రయత్నాల్ని తిప్పి కొట్టి, చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలీల అందరి పైన ఉందని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. మండలంలో ఉన్న ఉపాధి హామీ కూలీల సమస్యలపై త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, అధికార యంత్రాంగం కూలీల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకట్రాజం, జిల్లా నాయకులు గోకల రాజయ్య, మండల కార్యదర్శి పసునూరి సునీల్, నాయకులు గంగ రజిత, ఈగ లావణ్య, కలకోటి బాబు, బూర శ్రీనివాస్, జయ రజిత, ఆటో రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మండే కాలం

## ఎండల తీవ్రత పెరుగుతోంది -వాతావరణశాఖ హెచ్చరిక



హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త): మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

# రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుంది:మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,మార్చి12(జర్నలిస్ట్ వార్త): రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుందని, 18 నెలల్లో ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో బుధవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల గురించి కేంద్ర మంత్రి రాంమ్మోహన్ నాయుడు తో చర్చించానని ఆయన తెలిపారు. తాను, పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం పోరాడుతుంటే కెసిఆర్ తన కుటుంబంతో కలిసి సోనియా గాంధీని కలిశారన్నారు.

ఎస్ఎల్‌బిసి టన్నెల్ దగ్గర ఎమోషన్ పరిస్థితి ఉందన్నారు. తాను ఒక మాట అంటే దానిని కొందరు ట్రోల్ చేస్తున్నారన్నారు. అయినా వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర కార్యవర్గాన్ని వేసుకోలేని అసమర్దత పార్టీ బిఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. అక్రమంగా సంపాదించిన సొమ్ము ను సోషల్ మీడియాలో బిఆర్ఎస్ కుమ్మరిస్తుందన్నారు. కెసిఆర్ పాస్‌పోర్ట్ దొంగ , ఆయన అసెంబ్లీకి వస్తే హాడావిడి ఎందుకని ఆయన ప్రశ్నించారు.

అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి పొన్నం అసహనం

మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సెక్రటరీపై అసహనం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల దగ్గర ఉన్న పాత అసెంబ్లీ పాస్‌లను పరిశీలించిన పొన్నం ఇంకా పాత కార్డులనే ఎందుకు కొనసాగిస్తున్నారని అసెంబ్లీ సెక్రటరీని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఇంకెప్పుడు ఈ కార్డులను మారుస్తారని సెక్రటరీని మంత్రి పొన్నం అడిగారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం విలేకరులకు హామీనిచ్చారు.

# విజయ్ ఆంటోనీ 25వ చిత్రం ‘భద్రకాళి’

హీరోగా, నిర్మాతగా, లిరిసిస్ట్ గా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా, ఎడిటర్‌గా ఇలా అన్ని రకాలుగా సత్తా చాటుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన ప్రస్తుతం తన కెరీర్‌లో ప్రతిష్ఠాత్మకమైన 25వ చిత్రం ‘భద్రకాళి’తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు.
ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోని సమర్పణలో అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.
తాజాగా భద్రకాళి సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. “పిల్లి కూడా ఒక రోజు పులి అవును... అబద్ధం, అహంకారం అంతం అవును”... అంటూ ప్రారంభమైన ఈ టీజర్ ను చూస్తే... ఈ సినిమాలో విజయ్ ఆంటోని అసలు ఏ పాత్రను పోషిస్తున్నాడన్నది సస్పెన్స్ కలిగిస్తుంది. ఒకసారి ఫ్యామిలీ మేన్‌లా, మరోసారి గ్యాంగ్ స్టర్‌లా అనిపిస్తున్నారు.. ఇంకో సందర్భంలో ఉన్నతాధికారిలా కనిపిస్తున్నారు... అసలు ఈ కిట్టు ఎవరు? అనే ఆసక్తిని రేకెత్తించేలా భద్రకాళి టీజర్‌ను కట్ చేశారు.
190 కోట్ల కుంభకోణం పాయింట్ చుట్టూ కథ తిరుగుతుందని అర్థమవుతోంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ చివర్లో వచ్చిన డైలాగ్‌తో టీజర్ మీద మరింత ఆసక్తిని పెంచేసినట్టు అయింది. విజయ్ ఆంటోని ఈ చిత్రంలో ఇది వరకు ఎన్నడూ కనిపించినంత స్టైలిష్‌గా, యాక్షన్ హీరోగా కనిపిస్తున్నారు. ఈ సినిమాకు విజయ్ ఆంటోని సంగీతాన్ని కూడా అందిస్తున్నారు.
సినిమాటోగ్రాఫర్ షెల్లీ కాలిస్ట్ విజువల్స్ ఈ టీజర్‌లో అద్భుతంగా అనిపిస్తున్నాయి. విజయ్ ఆంటోనీ ఆర్‌ఆర్, రేమండ్ డెరిక్ క్రాస్టా ఎడిటింగ్, రాజశేఖర్ కంపోజ్ చేసిన ఫైట్స్ ఈ టీజర్‌లో హైలెట్ అవుతున్నాయి.
ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. టీజర్‌తో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ భద్రకాళి సినిమాను సమ్మర్ కానుకగా విడుదల చేయాలని భావిస్తున్నారు.




## ఓటీటీలోకి ముఫాసా ది లయన్ కింగ్




హాలీవుడ్ బ్లాక్ బస్టర్ ’ముఫాసా: ది లయన్ కింగ్’ ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. ’ది లయన్ కింగ్’ సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

## మోహన్ బాబు గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు
### : సినీ నటి సౌందర్య భర్త



సినీ నటి సౌందర్యకు సంబంధించి నటుడు మోహన్ బాబుపై పలు వార్తలు ఇటీవలి కాలంలో తెరపైకి వస్తున్నాయి. సౌందర్య మరణం ప్రమాదవశాత్తు జరిగింది కాదని... ఆమెను పక్కాగా ప్లాన్ చేసి చంపేశారంటూ ఖమ్మం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల నిరసనకు దిగారు. మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి ఫిర్యాదు కూడా చేశారు. హైదరాబాద్ జల్ పల్లిలో ఉన్న ఫామ్ హౌస్ ని కూడా తన అదుపులో ఉంచుకుని మోహన్ బాబు అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సౌందర్య భర్త రఘు స్పందించారు. హైదరాబాద్ లోని ఒక ప్రాపర్టీ గురించి మోహన్ బాబు పేరును అనవసరంగా ప్రస్తావిస్తున్నారని రఘు చెప్పారు. ఆ వార్తలన్నీ అవాస్తవాలేనని అన్నారు. తన భార్య సౌందర్య ఆస్తులను మోహన్ బాబు చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకోలేదని చెప్పారు. మోహన్ బాబుకు, తమకు మధ్య ఎలాంటి ఆస్తి లావాదేవీలు లేవని అన్నారు.
తన భార్య, అత్త, బావమరిది ఆయనతో మంచిగా ఉండేవారని తెలిపారు. సౌందర్య మరణించిన తర్వాత కూడా... ఆయనతో తమకు మంచి స్నేహం ఉందని చెప్పారు. మోహన్ బాబుపై అసత్య వార్తలు వస్తున్న నేపథ్యంలోనే తాను అసలు విషయాలు ఏమిటో చెప్పాలనుకున్నానని తెలిపారు. ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచురించవద్దని కోరారు. సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పని చేస్తున్న రఘును 2003లో సౌందర్య పెళ్లి చేసుకున్నారు. 2004లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆమె దుర్మరణం చెందారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ తరపున సౌందర్య ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం బెంగళూరు నుంచి కరీంనగర్ కు బయల్దేరిన వెంటనే హెలికాప్టర్ క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో ఆమె సజీవదహనం అయ్యారు.

## సాయిపల్లవి కోసం ‘క్యూ’ కడుతున్న కథలు!



సినిమా ప్రపంచం... ఇక్కడ అమ్మ పాత్రను పోషించేవారు కూడా అందంగానే కనిపించాలనే లెక్కలుంటాయి. అలాంటిది హీరోయిన్ గ్లామరస్ గా కనిపించాలని అనుకోకుండా ఎలా ఉంటారు? ఒకవేళ గ్లామరస్ గా కనిపించే ఆలోచన లేకపోతే ఇటువైపు రావడమే అనవసరం అనే మాటలు వినిపిస్తూనే ఉంటాయి. ఈ కారణంగానే నటనను మాత్రమే నమ్ముకుని రావడానికి చాలామంది హీరోయిన్స్ భయపడుతూ ఉంటారు.
కానీ గ్లామరస్ గానే కాదు... నటన పరంగా కూడా ఆకట్టుకోవచ్చని నిరూపించిన కథానాయికలు ఇక్కడ చాలా తక్కువమంది కనిపిస్తారు. అలాంటివారిలో సౌందర్య, స్నేహ, నిత్యామీనన్ వంటివారి పేర్లు కనిపిస్తాయి. ఆ జాబితాలో ఇప్పుడు వెలిగిపోతున్న పేరే సాయిపల్లవి. ఫ్యామిలీ ఆడియన్స్ ఆమెను ఇప్పుడు ఒక హీరోయిన్ గా చూడటం లేదు... తమ ఇంటి అమ్మాయిగా భావిస్తున్నారు. ఆమె సినిమాలకి కుటుంబ సమేతంగా వెళుతున్నారు.
నటన పరంగానే కాదు... డాన్స్ పరంగా కూడా సాయిపల్లవి నెక్స్ట్ లెవెల్లో కనిపిస్తుంది. మలయాళ, తమిళ, తెలుగు సినిమాల మీదుగా ఆమె ప్రయాణం బాలీవుడ్ వరకూ వెళ్లింది. సాయిపల్లవి ఉంటే ఆ ప్రాజెక్టు క్రేజ్, మార్కెట్ పెరగడానికి ఎక్కువ సమయం పట్టడం లేదు. ఇక అది లేడీ ఓరియెంటెడ్ కథ అయితే ప్రత్యేకించి చెప్పవలసిన పనేలేదు.
అందువల్లనే సాయిపల్లవి కోసం ఇప్పుడు చాలామంది మేకర్స్ వెయిట్ చేస్తున్నట్టు టాక్. సాయిపల్లవి చేసే సినిమాలలో సహజంగానే ఆమె పాత్రకి ప్రాధాన్యత ఉంటుంది. ఇక నాయిక ప్రధానమైన పాత్రలలో ఆమె మరింత జీవిస్తుంది. ఎంతటి బలమైన కథనైనా ఆడియన్స్ వరకూ తీసుకుని వెళ్లగలిగే సత్తా ఆమెకి ఉంది. అందువలన చాలామంది మేకర్స్ ఆమెను దృష్టిలో పెట్టుకుని కథలను తయారుచేసుకుంటున్నారు. ఆ కథలను ఆమెకు వినిపించడం కోసం గట్టిగానే ట్రై చేస్తున్నారట. ఒకేసారి ఇన్ని భాషల నుంచి ఇంతటి క్రేజ్ ను... డిమాండ్ ను తెచ్చుకోవడం నిజంగా గొప్ప విషయమే.

## వేసుకునే ది ఖరీదైన బట్టలు.. తినేది మాత్రం నూడుల్స్



: మోడల్ గా కెరీర్ ను మొదలుపెట్టిన బాలీవుడ్ నటి దియా మీర్జా మాజీ మిస్ ఆసియా ఫసిఫిక్ ఇంటర్నేషనల్2001 విన్నర్ అనే విషయం తెలిసిందే. సమాజ సేవ చేస్తూ ఎక్కువగా గుర్తింపు దక్కించుకున్న దియా మీర్జా హీరోయిన్ గా పలు సినిమాల్లో నటించింది. కానీ దియా హీరోయిన్ గా పెద్దగా పేరు సంపాదించుకోలేకపోయింది. ఇదిలా ఉంటే రీసెంట్ గా దియా మీర్జా తాను మోడలింగ్ లోకి వచ్చిన కొత్తల్లో తాను పడిన ఇబ్బందులు, ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడింది. మొదట్లో తాను డబ్బు లేక చాలా ఇబ్బంది పడ్డానని, ఫ్యామిలీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండేది కాదని, చాలీచాలని డబ్బుతో జీవితాన్ని నెట్టుకొచ్చినట్టు తెలిపింది దియా మీర్జా. 2000వ సంవత్సరంలో తాను, లారా దత్తా, ప్రియాంక చోప్రా మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నామని ఆమె చెప్పింది. ప్రియాంకకు తన ఫ్యామిలీ నుంచి ఫుల్ సపోర్ట్ ఉండేదని, లారా దత్తాకు, తనకు ఇంట్లో వారి సపోర్ట్ ఉండేది కాదని చెప్పింది. మోడలింగ్ చేస్తున్న టైమ్ లో ముంబైలో ఓ చిన్న రూమ్ లో లారా రెంట్ కు ఉండేదని, తాను ముంబైకు వచ్చినప్పుడు లారా చాలా హెల్ప్ చేసేదని, లారా ఇంట్లోనే తాను కూడా ఉండేదని చెప్పింది. చిన్న ఇల్లు అయినప్పటికీ ఇద్దరం అందులోనే అడ్జస్ట్ అయిపోయేవాళ్లమని, ఫ్యాషన్ షో లో పాల్గొనడానికి ఖరీదైన బట్టలు వేసుకున్నప్పటికీ తినడానికి చేతిలో చిల్లి గవ్వ కూడా ఉండేది కాదని, నూడుల్స్ తిని కడుపు నింపుకునే వాళ్లమని, వేసుకునేది ఖరీదైన బట్టలు, తినేది మాత్రం నూడుల్స్ అని తమ పరిస్థితిని చెప్పుకుని తాను, లారా నవ్వుకునేవాళ్లమని దియా మీర్జా ఆనాటి రోజుల్ని గుర్తు చేసుకుంది. మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విన్నర్ గా నిలవగా, ఫస్ట్ రన్నరప్ గా ప్రియాంక చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మీర్జా నిలిచారు. 2001లో రెహ్నా హై తేరే దిల్ మే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన దియా మీర్జా ఆ తర్వాత బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. 2021లో నాగార్జున తో కలిసి వైల్డ్ డాగ్ సినిమా చేసి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దియా మీర్జా మోడల్‌గా, నటిగా, నిర్మాతగా అన్నింటికీ మించి సమాజ సేవకురాలిగా బాగా గుర్తింపు దక్కించుకుంది.

## ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారికి కిరణ్ అబ్బవరం అండ



యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.